## వివిధ శాఖల క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి


వారి పని తీరునుమండల స్థాయి అధికారులు పర్యవేక్షిం చాలి



2లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
గురువారం | 8 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8






# ఎవరిదో ప్లై చేయి...

### కాంగ్రెస్ ఎంపీ టికెట్ కోసం పోటా పోటీ

### వరంగల్ కు 42, మానుకోటకు 48 దరఖాస్తులు

### ముగ్గురిని ఫైనల్ చేసిన స్క్రీనింగ్ కమిటీ !

### టికెట్ కన్ఫర్మ్ కోసం గాడ్ ఫాదర్ చుట్టూ ప్రదక్షిణలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్: హస్తం పార్టీలో అభ్యర్థుల వడపోత కార్యక్రమం కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రానున్న లోక్ సభ ఎన్నికల్లోనూ విజయం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ మేరకు పక్కా ప్రణాళికతో రూపొందించిన వ్యూహాలను అమలు చేస్తోంది. వరంగల్, మానుకోట పార్లమెంట్ స్థానాల్లో గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తోంది. కేంద్రంలో కాంగ్రెస్ సర్కార్ ఉంటే నే రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు బాగుంటాయని ప్రచారం ప్రారంభించింది. మరో వైపు అశావహుల నుంచి దరఖాస్తులు అహ్వానించింది. దీంతో హస్తం గుర్తు పై పోటీ చేసేందుకు అసక్తి ఉన్న నేతలు గాంధీ భవన్‌లో దరఖాస్తులు అందచేశారు. అయితే గెలుపు పక్కా అనే అంచనాలతో నేతలంతా పార్టీ టికెట్ కోసం తమ వంతు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నా రు. టికెట్ దక్కించుకుంటే చాలు గెలుపు సల్లేరు మీద నడకే అన్న అభిప్రాయంతోనే పలువురు అశావహులు తమ గాడ్ ఫాదర్ ల మద్దతుతో గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా పార్టీ మాత్రం జన, ధన బలం ఉన్న నాయకుడిని ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది.

**అభ్యర్థుల ఎంపికపై...** రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ మిగతా 2లో..

---

## జాతర విజయవంతానికి సహకరించాలి

14వేల మంది పోలీసులతో బందోబస్తు

500 మంది సీసీఎస్ సిబ్బందితో నేరాల నియంత్రణ

475 సీసీ కె మెరాలతో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశాం

మద్యం సేవించి వాహనాలు నడప వద్దు

ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్

2లో



## మేడారం మహా జాతరకు శ్రీకారం

అంగరంగ వైభవంగా గుడి మెలిగే పండుగ

మేడారం,కన్నెపల్లిలలో

ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు



2లో




## ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్: ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల (ఈవీఎంల) గురిం చి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లో రాబోయే లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) ప్రదర్శన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. ఈవీఎం ప్రదర్శన కేంద్రం వద్ద వినియోగిస్తున్న ఈవీఎం పని తీరు గురించి మిగతా 2లో..

# మేడారం మహా జాతరకు శ్రీకారం



### అంగరంగ వైభవంగా గుడి మెలిగే పండుగ మేడారం,కన్నెపల్లిలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు

తాడ్వాయి ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ సూర్య: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన మహా జాతర గుడి మేలిగే పండుగతో బుధవారం ప్రారంభం అయింది. మేడారంలోని సమ్మక్క గుడిని కన్నేపల్లిలో సారలమ్మ గుడిని మండ మేలిగే పండుగను బుధవారం అంగరంగ వైభవంగా పూజారులు నియమనిష్టలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూజారులు తెల్లవారుజామునే లేచి అలుకు పూతలు చేసి ఇండ్లలో కలాపు చల్లి ముగ్గులు వేసి తలంటు స్నానాలు ఆచరించారు.అనంతరం సమ్మక్కపూజారి సిద్దబోయిన మునీందర్ ఇంటి నుంచి డోలు వాయిద్యాలతో పూజా సామాగ్రి తో సమ్మక్క గుడి వద్దకు చేరుకొని గుడిని శుభ్రపరిచి గుట్ట గడ్డితో కప్పారు.కన్నేపల్లి లో కాక సారయ్య సారలమ్మ గుడిని





శుద్ధి చేసి పూజా సామాగ్రిని శుభ్రపరిచారు.అనంతరం గుడిలో ఎర్రమట్టితో అలుకి రంగురంగుల ముగ్గులతో అలంకరించారు.పూజా సామాగ్రిని శుద్ధి చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయితే మహా జాతర రెండు వారాల ముందు గుడి మేలిగే పండుగను పూజారులు ఆచార సంప్రదాయంగా కొనసాగుతుంది. వచ్చే బుధవారం మండే మెలిగే పండుగ నిర్వహించనున్నట్లు పూజారులు తెలిపారు. అనంతరం దింతో మహా జాతర ప్రారంభం అయింది. గుడి మెలిగే పండుగ పురస్కరించుకొని భక్తులు అనేక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు మేడారం పూర్తిగా భక్తులతో కిటకిటలాడింది. ట్రాఫింగ్ జామ్ కాకుండా జిల్లా ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ నెల 21 నుంచి 24 వరకు మహా జరుగనుంది.అనంతరం మల్లి వచ్చే బుధవారం తిరుగువారం పండుగతో మహా జాతర ముగియనుంది.ఈ కార్యక్రమంలో పూజారులు సిద్దబోయిన మునీందర్,కొక్కర క్రిష్ణయ్య,మల్లెల పూర్ణ, సిద్దబోయిన దశరథం,రాజా రమేష్, సిద్దబోయిన భారతి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతర విజయవంతానికి సహకరించాలి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ : మేడారం జాతర విజయవంతానికి సహకరించాలని ములుగు ఎస్పీడాక్టర్ శబరీష్ అన్నారు. బుధవారం ఎన్ఎస్ఆర్ హోటల్ లో మీడియా ప్రతినిధులతో ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ జాతర విజయవంతంలో మీడియా మిత్రులు కీలక పాత్ర పోషి స్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు జాతరలో పాటించవల సిన జాగ్రత్తలు తెలియ చేయగలిగే ఒకే ఒక మాధ్యమం మీడియా నే అన్నారు. జాతరను విజయవంతం చేయడానికి 14వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నామని చెప్పారు. వేయి మం ది మహిళా పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగ కుండా సుమారు 500 మంది సీసీఎస్ సిబ్బందితో నేరాల నియంత్రణ చేపట్టనున్నామని పేర్కొన్నారు. గత జాతరలో పని చేసిన అను భవం ఉన్న అధికారులను ప్రస్తుతం బందోబస్తుకు ఉపయోగించు కుంటున్నట్లు తెలిపారు. 475 సీసీ కెమెరాల తో నిఘా వ్యవస్థ ను ఏర్పాటు చేశామని చెప్పారు. భక్తులు తమ వాహనాలను రహదారులపై అపవద్దని, గతంలోకన్నా 500 ఎకరాల స్థలాన్ని పార్కింగ్ కోసం కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రజలు పోలీస్ వారి మార్గ దర్శకాలను పాటించాలని చెప్పారు మద్యం సేవించి వాహనాలు నడుప వద్దని సూచించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో వన దేవతలనుదర్శించు కునేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. సమావేశంలో డిపిఆర్ఓ లక్ష్మణ్ రావు, సిఐ లు కిషన్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శాఖల క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### వారి పని తీరునుమండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలి

మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి7,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా పాలన దరఖాస్తులలో రేషన్ కార్డు నెంబరు కరెక్ట్ గా ఉండి ఎల్పిజి కనెక్షన్ నెంబర్ తప్పుగా నమోదైన వారి వివరాల సేకరణకు పర్యటించే క్షేత్రస్థాయి బృందాలు సమన్వయంతో పని చేసేలా మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజా పాలన లో రేషన్ కార్డు నెంబర్ కరెక్ట్ గా ఉండి ఎల్పిజి గ్యాస్ నెంబర్ తప్పుగా నమోదైన వారి వివరాలను సరి చేసేందుకు క్షేత్రస్థాయిలో ఈనెల 8వ తేదీ నుండి నాలుగు రోజులపాటు పర్యటిస్తున్నందున పర్యవేక్షణ కొరకు మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల ఆధ్వర్యంలోని సిబ్బందితో గ్రామీణ ప్రాంతంలో ఐదుగురితో బృందాన్ని పట్టణ ప్రాంతంలో ఐదుగురితో బృందాన్ని ఏర్పాటు చేసినందున క్షేత్రస్థాయిలో సమన్వయంతో విధులు నిర్వహించేలా మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.ఈనెల ఎనిమిదో తేదీ ఉదయం ఎనిమిది గంటల నుండి గ్రామాలలోనూ, పట్టణాలలోనూ పర్యటిస్తారని, ప్రజాపాలన దరఖాస్తు లో రేషన్ కార్డు నెంబర్ కరెక్ట్ గా నమోదయి ఉండి ఏదైనా ఎల్పిజి గ్యాస్ కన్స్యూమర్ నెంబర్ తప్పుగా నమోదు అయిన వారు క్షేత్రస్థాయి బృందానికి సహకరించి సంబంధిత ఎల్పిజి గ్యాస్ కన్స్యూమర్ నెంబరు జిరాక్సు, గ్యాస్ బుకింగ్ రిసిప్ట్ అందజేసి ప్రజా పాలన యాప్ లో సరి చేయించుకునేలా మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలి అన్నారు.ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించేలా జిల్లా అధికారులు ఆర్డీవోలు పరిశీలించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు,తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరిదోపై చేయి....

పార్టీ ఎంపి స్థానాలకు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్రెడ్డి పార్టీ జిల్లా కమిటీ ల అధ్యక్షులతో పాటు సినియర్ నేతల అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ప్రభు త్వం పక్షాన ఇంటిలిజెన్స్ అధికారులు దరఖాస్తు లపై ఆరా తీస్తున్నారని సమాచారం. ఎన్నికల్లో తాము గెలవడమే కాదు పార్టీ ప్రతిష్ట పెంచాలంటే ఎంపి అభ్యర్థి ని కూడా గెలిపిం చుకోవాల్సిన అవసరం ఉంటుందని టిపిసిసి అధి నాయకత్వం ఇటీవల పార్టీ ఎమ్మెల్యేలతో చెప్పినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ప్రచారం చేస్తాం కాని డబ్బులు ఖర్చు పెట్టే విషయంలో తమతో కాదని పలువురు ఎమ్మెల్యేలు పార్టీ అధిష్టానానికి తేల్చి చెప్పినట్లు తెలిసింది.

### మానుకోట టికెట్ కోసం 48 , వరంగల్ టికెట్ కోసం 42 దరఖాస్తులు...

మానుకోట ఎంపి టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి 48, వరంగల్ నుండి 42 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిసింది. వీరిలో ఎంత మందికి జన బలం, ధన బలం ఉందనేది పార్టీ నాయకులు ఆరా తీస్తున్నట్లు ప్రచారం. ఇక పోతే టికెట్ ఆశిస్తున్న వారిలో ఉద్యోగులు , వ్యాపార వేత్తలు ఉన్నారని నేతలు తెలిపారు. ఇప్పటి వరకు ప్రజల్లో లేని నాయకులు, పార్టీ కోసం పని చేయకుండా ఎన్నికల సమయంలో వచ్చిన వారు ఉన్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా ఇతర జిల్లాల నేతలు కూడా పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. అయితే ఇందులో రెండు ఎంపి స్థానాల నుండి ముగ్గురేసి చొప్పు ఫైనల్ చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎవరికి టికెట్ ఇస్తారు ఎవరిని బుజ్జగిస్తారో వేచి చూడాల్సిందే.

## ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి



మొదటి పేజీ తరువాయి..

, బ్యాలెట్ యూనిట్ , కంట్రోల్ యూనిట్ , వివి ప్యాట్ పని తీరు గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అనం తరం ఈవీఎం పని తీరు ఈవీఎం ప్రదర్శన కేంద్రం వద్ద ఎన్నికల విభాగం అధికారులు , సిబ్బంది పలువురికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఆర్ ఓ వై . విగ్నేష్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, సామాజిక వేత్త ఈవి శ్రీనివాస్ రావు, హనుమకొండ తహశీల్దార్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ సురేష్ కుమార్ , సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# 'రెడ్డమ్మ' చేయూతనివ్వండి 'సూర్య' కథనానికి స్పందన

**పేషెంట్ రాజు కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం**

**హైద్రాబాద్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ దాతృత్వం**

**మానవత్వాన్ని చాటుకున్న**

**కొంత మంది దాతలు రూ. 40 వేలు అందజేత**

**రాజు కాలుకు ఆపరేషన్ చేసిన వైద్యులు**

**ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు**




సూర్య
'రెడ్డమ్మ' చేయూతనివ్వండి..!

పాలకుర్తి, పిభ్రవరి 07(మేజర్ న్యూస్ సూర్య): తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్సకోసం ఎవరైనా అపన్నహస్తాలు అందించి ఆదుకుంటారని ఎదురుచూ స్తున్న పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద, నిర్భాగ్యుడైన రంగు రాజు గౌడ్ ధీనమైన పరిస్థితిపై శనివారం సూర్య పత్రికలో ప్రచురితమైన 'రెడ్డమ్మ చేయూతనివ్వండి' అనే కథనానికి దాతలు స్పందించి విరాళాలు అందిస్తున్నారు. బుధవారం హైదరాబాద్ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంధ సంస్థ రూ.10 వేలు విరాళం ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకుంది. ఇటీవల రాజు అనారోగ్యంపై ఈ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కోతి సుధాకర్ అతని ఇన్ఫెక్షన్ ఫొటోస్ తీసి వివిధ సోషల్ మీడియా గ్రూపులలో పంపించగా సూర్య పత్రికలో ప్రచురితమైంది. ఈకథనాలను సుధాకర్ ప్రచారంలో పెట్టాడు. ఇది చూసి చలించిన హైదరాబాద్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆర్థిక సహాయాన్ని పంపించింది.బుధవారం ఆ సంస్థ పక్షాన కొంతమంది ఆ గ్రామస్తులు ఆ నగదును రాజు కుటుంబానికి అందజేశారు.మరో కొంత మంది దాతలు రూ. 40 వేలు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కోతి సుధాకర్,జిలుకర రాజు, జిలుకర శ్రీనివాస్, గ్రామస్తులు గర్వాొదుల వెంకన్న, దిండిగాల కొమురయ్య, రాపాక భాస్కర్, మహ్మద్ యాకూబ్ పాల్గొన్నారు.



## ఎంపిడిఓ సంతోష్ కుమార్ ఘన సన్మానం




పర్వతగిరి, ఫిబ్రవరి 07, సూర్య న్యూస్: ఏబి తండ గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్గా వచ్చిన పర్వతగిరి ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్ ను గుగులోత్ కిషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎం. రవి, రమేష్, బద్రు, మోహన్, గోపి, వాల్య, మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రమాబాయి పుట్టినరోజు శుభాకాంక్షలు



ఎల్కతుర్తి ( మేజర్ న్యూస్ సూర్య )ఫిబ్రవరి 7 : అమరవీరుల ప్రాంగణము అంబేద్కర్ విజ్ఞాన సెంటర్లో డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ సతీమణి (తల్లి రమాబాయి) తన నలుగురు సంతానం అనారోగ్యాలకు గురవుతున్న కటిక పేదరికం అనుభవిస్తున్న దుఃఖాన్ని గుండెల్లో దాచుకొని అంబేద్కర్ పోరాటంలో తన వంతు పాత్ర పోషిస్తూ ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతలు వచ్చాయంటే రమాబాయి ప్రోత్సాహము ఉందని రాజ్యాంగ నిర్మాత సతీమణి రమాబాయి 126.వ జయంతి సందర్భంగా ఎల్కతుర్తి అంబేద్కర్ విజ్ఞాన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ముందు తల్లి రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి 126 వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు సంఘాల్లో బాధ్యతలు లేకపోయినా పనిచేయక పోయినా తల్లి రమాబాయి మీద ఉన్న అభిమానాన్ని జై భీమ్ నినాదంతో బొంకూరి రాజు జనగాని సురేష్ లడే రాజేశ్వరరావు బొంకూరి సదానందం చిలుముల రమేష్ చాటుకున్నారు

## మొండ్రాయిలో బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం



సంగెం ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్ సూర్య): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం మొండ్రాయి గ్రామ బస్టాండ్ సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్క సుమన్ దిష్టిబొమ్మని దహనం చేశారు. బాల్క సుమన్, సిఎం రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మొండ్రాయి గ్రామ తాజా మాజీ సర్పంచ్ గూడ కుమార స్వామి, రాష్ట్ర నాయకులు పోశాల నవీన్ ,జిల్లా నాయకులు హరిబాబు, కొట్టం సంపత్ ,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కేశవులు,మండల నాయకులు అనుముల కుమారస్వామి, జనగాం రమేష్, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి యాకయ్య, యువ నేత గూడ రాజేందర్ మెరుగు మల్లేష్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వేల్పుల కుమారస్వామి, పరికి యాకయ్య, అశోక్ ,రమేష్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ వాయు ఉద్యోగాల ఎంపికపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలి**

**- అనిల్ కుమార్**



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 07 మేజర్ న్యూస్ (సూర్య): ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,టి ఎస్ కేసి ఆధ్వర్యంలో బుధవారం నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారు నిర్వహించే అగ్నివీర్ వాయు ఉద్యోగాల ఎంపికపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమమును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి రాజు అధ్యక్షతన జరిగింది.డిస్ట్రిక్ట్ యూత్ సర్వీసెస్ అండ్ స్పోరట్స్ ఆఫీసర్ అనిల్ కుమార్అగ్ని వీర్ వాయు ఉద్యోగాలకు అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.12వ ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్,హైదరాబాద్ నుండి విచ్చేసి సీనియర్ నాన్ కమీషనర్ ఆఫీసర్ కే. రాజేష్ మాట్లాడుతూ, అగ్ని వీర్ వాయు ఉద్యోగాల ఎంపిక, నియమ నిబంధనలు అర్హతలు, సిలబస్ గూర్చి వివరించారు. నాన్ కమీషన్డ్ ఆఫీసర్ దేవ్ కాంత్ మిశ్రా పరీక్షా విధానం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ బి వెంకటేశ్వర్లు ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రామారత్నమాల,టీఎస్ కేసి కోఆర్డినేటర్ పి రామ్ రెడ్డి,అధ్యాపకులు డా'వి.మమత, డా'బి బొంద్యాలు,ఆర్ వేణుగోపాల్, డా. జీ శశికాంత్, సిహెచ్ మల్లేశం, వి రాజేందర్,సుజిత్ రెడ్డి,టి .నరహరి,డా' బి. హతీరామ్, డా'కాసిం,వీరు,సుమలత,సంతోష్ కుమార్ ,డా'ఉపేందర్, సంతోష్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు ,తదితరులుపాల్గొన్నారు.

## నేడు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం పాటలు



పరకాల, ఫిబ్రవరి 07, సూర్య న్యూస్: పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలను నేడు(గురువారం) ఉదయం 11 గంటలకు పరకాల ఎక్సైజ్ స్టేషన్లో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు పరకాల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే. జగన్నాధరావు తెలిపారు. వేలము నందు టివీఎస్ ఎక్సెల్ , హీరో హోండా , బజాజ్తదితర వాహనాలకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అసక్తి గల వారు వేలము పాటలో పాల్గొనాలని పరకాల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే. జగన్నాధరావు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ బే షరతుగా క్షమాపణ చెప్పాలి

**రాజౌ సారంగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు**



కొత్తగూడ, ఫిబ్రవరి 07 (మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు రాజం సారంగం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్క సుమన్ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విధానాన్ని తీవ్రంగా ఖండించారు సుమన్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బేసేరతుగా క్షమాపణ చెప్పాలని ఇలాంటి దిగజారుడు చిల్లర మాటలు మాట్లాడిన బాల్క సుమన్ నీకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిస్తున్నాము లేనియెడల 100 చెప్పులతో నీకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

# ప్రజాసేవలో ముందంజ..!

## మొగుళ్ళపల్లి ఎస్ఐ మాధవ్ గౌడ్‌కు ప్రశంస



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ సూర్య: మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ ను మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకు గోదావరిఖనిలో విద్యనభ్యసించిన ఆయన ఎంబీఏ విద్యను హైద్రాబాదులో కొనసాగించారు. జనవరి 1, 1986 న పోచమ్మ-వెంకటస్వామి గౌడ్ దంపతులకు మొదటి సంతానంగా జన్మించిన ఆయన 2014 బ్యాచ్ లో ఎస్ఐగా ఎంపికై హైద్రాబాద్ గ్రేహౌండ్స్ లో ఏడు సంవత్సరాలు పని చేశారు. విధి నిర్వహణలో భాగంగా 2023లో రేగొండ సివిల్ సెకండ్ ఎస్ఐగా విధులను నిర్వహించిన ఆయన 2024 జనవరి 14న మొగుళ్ళపల్లి ఎస్ఐగా విధుల్లో చేరారు. తన అభివృద్ధికి తోడ్పడింది అమ్మ నాన్న లే అని ఆయన తలుచుకుంటున్నారు. ఆయన మొగుళ్ళపల్లి మండలంలో విధుల్లో చేరినప్పటి నుంచి ప్రజాసేవకు అంకితమయ్యారు. ప్రజా సమస్యలు తీర్చడంలో ఆయన ముందుండి వ్యవహరిస్తున్నారు. దీంతో మండల ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఏకగ్రీవం



ఎల్కతుర్తి (మేజర్ న్యూస్ సూర్య) ఫిబ్రవరి 7: ఎల్కతుర్తి మండలం లోని దామెర గ్రామ సమ్మక్క సారాలమ్మ జాతర కమిటీ చైర్ పర్సన్‌గా ఠాగూర్ రామ్ సింగ్ వైస్ చైర్మన్ గొర్రె (చుక్క) కొమురయ్య చల్ల దయాకర్ రెడ్డి గౌరవ అధ్యక్షులు చల్ల రమణారెడ్డి చల్ల రవీందర్ రెడ్డి గొర్రె ఆదామ్ వేముల రజిని వెంకన్న ఎండి కమురుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గ్రామాల పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధచూపుదాం

### సంపూర్ణ పారిశుద్ధ్యానికి

### ప్రతి ఒక్కరు తోడ్పడాలి: కొడిచింతల రాజు



నెల్లికుదురు ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్(సూర్య): పట్టణాలకు సరిసాటిగాప్లాస్టిక్ వాడకాన్ని నివారించిగ్రామాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుదామని తహసిల్దార్ కోడిచింతల రాజు అన్నారు. బుధవారం మండలకేంద్రంతోపాటు రావిరాల,మదనతుర్తి ,హేమ్ల తండావివిధ గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినపరిశుద్ధ కార్యక్రమాన్ని గ్రామంలో వీధి వీధినగ్రామ సమస్యలను గుర్తిస్తూ గ్రామ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ కొడిచింతల రాజుపంచాయతీ కార్యదర్శితో కలిసిగ్రామ సభలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలోప్రత్యేక అధికారి రాజు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నరోడ్లను డ్రైనేజీ కాలువలను పరిశుభ్రం చేయాలని,గ్రామాలలోమంచినీటి లీకేజీలుఉన్నాయా లేవాఅని పరిశీలించామని అన్నారు.పాఠశాలల్లో, వీధులలో, రోడ్లపై,ప్లాస్టిక్ రహితంగా గ్రామాన్ని తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.పారిశుద్ధ కార్యక్రమాలుఫిబ్రవరి 15 వరకు కొనసాగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి శరత్,సూర అరుణ,సుంకరి మధు,గ్రామస్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు,యువజన సంఘాలు,స్వయం సహాయక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఒగ్గుకళాకారుడు ఒగ్గు రవికి ఆత్మీయ సత్కారం

### ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ కేంద్ర యువ పురస్కారంతో గౌరవ డాక్టరేట్ పొందడం సంతోషం

### లక్ష్మినారాయణ పురంలో

### ఘనంగా సన్మానం చేసిన ఒగ్గు కళాకారులు

పాలకుర్తి, పిభ్రవరి 07 (మేజర్ న్యూస్ సూర్య ): ప్రఖ్యాత ఒగ్గుకళాకారుడు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ యువ పురస్కార గ్రహీత చౌదరపల్లి రవికుమార్ (ఉస్తాద్ ఒగ్గురవి) పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖలో ఒగ్గుకథ నాటకీయ లక్షణాలు అనే అంశం మీద విస్తృత పరిశోధన జరిపి సంపూర్ణ సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినందుకుగాను తెలుగు విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ అవార్డు ప్రకటించడం జరిగింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని పాలకుర్తి మండలం లక్ష్మీ నారాయణ పురం గ్రామంలో నిర్వహించిన సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఒగ్గుడోలు కళాకారులు, బోనాల కోలాటం కళాకారులు, గ్రామ పెద్దలు మరియు ఒగ్గు రవి శిష్య బృందం పాల్గొని గౌరవ సన్మానం చేశారు. డాక్టరేట్ ఒగ్గు రవికి సన్మానం చేస్తున్న లక్ష్మీనారాయణ పురం గ్రామస్తులు,మల్యాల సోమరాజు,మల్యాల కృష్ణ మాజీ గ్రామ సర్పంచ్ మల్యాల సరిత పరుషరాములు,మాజీ ఉప సర్పంచ్ బొడిగె ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

### అధ్యక్ష,కార్యదర్శులుగా తుడుం రాజేష్,

### చిలకమారి గురు ప్రసాద్



బయ్యారం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో స్థానిక కోదండరాం ఫంక్షన్ హాల్లో ఈ రోజు కొంపెల్లి అమర్ నాద్ అధ్యక్షతన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన 'ప్రజా ప్రెస్ క్లబ్' మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా తుడుం రాజేష్,కార్యదర్శిగా చిలుకమారి గురుమూర్తిని, మరి కొంత మందిని సలహాదారులుగా ఉపాధ్యక్షులుగా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నామని వారు ప్రకటన చేశారు . ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ప్రజా సమస్యలపై నిరంతరం కృషిచేసి వారి సమస్యలను వెలికి తీసే విధంగా ముందుకు సాగాలని వారు అన్నారు.. అనంతరం ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుగా పనిచేసే మాపై అధ్యక్ష కార్యదర్శుల పదవులు ఇచ్చి మాపై బాధ్యతను మరింత పెంచారని ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ప్రజా సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటిని ప్రభుత్వాన్ని చేరేవేసి వాటి సాధికార దిశగా అడుగులు వేస్తామని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శిలు, మరియు కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కార్మికుల అభ్యున్నతి కోసం పాటు పడింది బిఆర్ఎస్ ప్రభుత్వమే..!

### గౌడన్నల నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి, పిభ్రవరి 07 (మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్రంలోని గౌడ కార్మికుల అభ్యున్నతి కోసం పాటుపడింది కేసీఆర్ హయాంలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలోని జనగామ రోడ్డులో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్ ను ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయ్ కుమార్,జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస రావు,ఎంపిపి నల్లా నాగిరెడ్డి,పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతా రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రం పహాడ్ జాతరకు సిపిని ఆహ్వానించిన పూజారులు



ఆత్మకూరు ఫిబ్రవరి 07,(సూర్య న్యూస్): మినీ మేడారం గా ప్రసిద్ధిగాంచిన అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆత్మకూరు మండలం అగ్రంపాడు లో నిర్వహించబడే సమ్మక్క సారక్క జాతరకు విచ్చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ను ఆలయ పూజారులు,అధికారులు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లతోపాటు జాతరకు సంబంధించిన పోలీస్ బందోబస్తు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీసు మరియు ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ వాళ్ళని దర్శించుకునే భక్తులకు ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్ల పై దృష్టి సారించాల్సిందిగా పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ ఆహ్వానించిన వారిలో ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ రవి రాజ్, ఆలయ అధికారి శేషగిరి, పూజారులు సాంబశివ రావు, వెంకన్న, సారంగపాణి,భాస్కర్, విశ్వనాథ్, స్థానిక నాయకులు రమేష్, స్వామి పాల్గొన్నారు.

## మోకుదెబ్బ నాయకు నివాళులు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన తండ చిన్న వెంకట్ గౌడ్ ఇటీవల స్వర్గస్తులయ్యారు. బుధవారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, జిల్లా, పట్టణ నాయకులు కీ.శే. వెంకట్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారులు హరికృష్ణ గౌడ్, అరవింద్ గౌడ్ లను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి తండ జగదీశ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సురేష్ గౌడ్,ఉపాధ్యక్షులు కోతి చలం, కోశాధికారి తడుక సతీష్ గౌడ్,దూపటి శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్,తండ రమేష్ గౌడ్,కోతి వెంకట్ గౌడ్,బోడిగే రాజు గౌడ్,తండ దిలీప్ గౌడ్ లు పాల్గొన్నారు.

# కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు చర్యలు



## వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి తో కలసి అధికారులతో సమీక్ష

వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య): కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి కలెక్టర్ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో సంబంధిత కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పనలో స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలలో ప్రాధాన్యత కల్పిస్తూ వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహామూర్తి, పరిశ్రమల మౌలిక సదుపాయాల జోనల్ మేనేజర్



సంతోష్, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మాధవి, జిల్లా కార్మిక సంక్షేమ అధికారి రమేష్ బాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సుభాష్ గణేష్ ఈకోటెక్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన సుమన్‌పై కేసు నమోదు చేయాలి

చిట్యాల, ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్: సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ పై కేసు నమోదు చేయాలని ఎస్సీ సెల్ మండల కమిటీ అధ్యక్షులు బొట్ల రవి ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు దబ్బెట రమేష్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తన పద్ధతి మార్చుకోవాలని లేనిచో తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ప్రజలను మోసం చేసి అనేక దందాలు చేసి కోట్ల రూపాయలు గడించిన బాల్క సుమన్ పద్ధతులను మార్చుకోవాలన్నారు. దళితుల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 6 గ్యారంటీలు అమలు జరుగుతున్న తరుణంలో అధికారం లోనే ఉన్నామని అహంకారంతో మాట్లాడుతున్న బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ముకిరాల మధువంశీ కృష్ణ, ఎకు రవీందర్, గడ్డం కొమురయ్య నేరెళ్ల సమ్మయ్య, దబ్బెట అనిల్, బుర్ర శ్రీనివాస్, గజ్జి రవి, గుర్రపు అశోక్ లు పాల్గొన్నారు.

## భువనగిరి సంక్షేమ హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థినిల మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి: పీక కిరణ్



కాటారం, ఫిబ్రవరి 07, మేజర్ సూర్య న్యూస్: భువనగిరి సంక్షేమ వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ఎస్సీ హాస్టల్ లోని ఒకే గదిలో ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపి నేరస్తులను కఠినంగా శిక్షించాలని ఉత్తర తెలంగాణ మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్ అన్నారు. కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల మృతి చెంది ఘటన జరిగి నేటికీ నాలుగు రోజులు గడుస్తున్నప్పటికి కారణాలను తెలుసుకోకపోవడం విచారకరమన్నారు . వివిధ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల ప్రకారం విద్యార్థినిల సూసైడ్ నోట్ పై చాలా అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు.తమ పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం పాఠశాల యాజమాన్యాన్ని నమ్మి హాస్టల్ కు పంపిస్తే విద్యార్థినిల పట్ల ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం బయట వ్యక్తులు హాస్టల్ కు యదేచ్ఛగా వస్తున్న ప్రిన్సిపాల్, వార్డెన్,ఇతర సిబ్బంది ఉదాసీనంగా చూసిచూడనట్లు వ్యవహరించడం, భద్రతా వైఫల్యం వలననే ఈ ఘటన జరిగినదని భావిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారించాలని కోరారు., బాలికల కుటుంబాలకు చెరో 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియో చెల్లించాలని కిరణ్ డిమాండ్ చేశారు.

## కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి



నర్మెట, ఫిబ్రవరి ,07 మేజర్ న్యూస్ ( సూర్య): మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాలేంద్రియాదగిరి(45) బుధవారం ప్రమాద వశాత్తూ కరెంట్ షాక్ తో మృతిచెందాడు. పోలీసుల సమాచారొ ప్రకారం మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన సలేంద్రి యాదగిరి తండ్రి పెద్ద ఐలయ్య, వయసు: 45 సంలు అనునతను అదే గ్రామంలో కొత్త ఇల్లు నిర్మించుకుంటున్నాడు. అందుకు బుధవారం తెల్లవారుజామున ఒక కూలీ వ్యక్తిని పెట్టుకొని కరెంటుతో నడిచే ఇసుక జాలిపట్టే మిషన్ తో ఇసుక జాలి పడుతుండగా అందాద 3.30 గంటలకు ఇసుక కుప్ప ఎక్కువ అవ్వడంతో జాలి పట్టే మిషన్ ను పక్కకు జరపడానికి యాదగిరి గడ్డపార మిషన్ కింద పెట్టి పక్కకి జరుపుతుండగా ఇట్టి మిషన్ కు కరెంటు సప్లై ఉన్న వైరు యాదగిరి పట్టుకున్న గడ్డపార కింద పడి బలంగా భూమికి ఒత్తగా వైర్లు తెగి కరెంట్ షాక్ కొట్టి అక్కడికక్కడే మృతిచెందినాడు. మృతుడికి ఇద్దరు కొడుకులు కలరు. మృతుడి భార్య విజయ ఇచ్చిన ఫిర్యాదు మెరకు నర్మెట్ట ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పన్నులు సకాలంలో చెల్లించాలి

## అభివృద్ధికి సహకరించాలి

## భూక్యతండా ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్



మరిపెడ,ఫిబ్రవరి 07,మేజర్ న్యూస్ (సూర్య):గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని,అందుకోసం అందరి సహకారం అవసరమని ఇంటి పన్నులు సకాలంలో చెల్లిస్తే అభివృద్ధికి తోడ్పాటు అందించినవారవుతారని మరిపెడ మండలం భూక్యతండా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్ అన్నారు. బుధవారం ఆయన భూక్య తండా జీపీలో గ్రామ కార్యదర్శి యామిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నారు. సభలో తొలుత ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు, పనలు, టెండర్లు, నర్సరీ నిర్వహణ, ఉపాధిహామీ చెల్లింపులు తదితర అంశాలపై ప్రజలు ప్రశ్నలు,సందేహాలు వ్యక్తపరిచారు.ఈ క్రమంలో అధికారులు,మాజీ సర్పంచ్ సేవ్య తో ప్రజలకు కాసేపు వాగ్వాదం జరగగా అన్ని విషయాలపై సమగ్ర విచారణ చేస్తామని ప్రత్యేక అధికారి అనటంతో వివాదం సద్దుమణిగింది. విద్యుత్ దీపాల ఏర్పాటు,నిర్వహణ కూడా సరిగా లేవని, మిషన్ భగీరత నీళ్ల తరచూ లీకేజీ వృథా అవుతున్నా మాజీ సర్పంచ్,కార్యదర్శి పట్టించుకోలేదని,జీపీలో ఎటు చూసిన అపరిశుభ్ర వాతావరణం ఉందని, డ్రైనేజీ లేక తండా వాసులు రోగాల బారిన పడుతున్నారని వెంటనే నిధుల వివరాలు తెలిపి జీపీలో మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జీపీలో సానిటేషన్ పనులకు సంబంధించి అన్ని వివరాలు తెలపాలని, సదరు పనులు సక్రమంగా నిర్వహించని పక్షాన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామ సిబ్బందిలు జీతాల గురించి సెక్రటరీకి తెలపగా బడ్జెట్ లేదని, అందువల్లే జీతాలు పెండింగ్ లో పడ్డాయని వివరణ సెక్రటరీ ఇచ్చారు.రహదారిపై పాడి పశువులను కట్టివేయరాదని, అలా కట్టేస్తే జరిమానా విధించటం జరుగుతుందని ప్రజలు సహకరించాలని ప్రత్యేక అధికారి కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ బీకు, తండా వాసులు జర్పుల కిషన్, మాలోత్ రామన్న, తేజావత్ వెంకట్ రాం, సక్రు, జర్పుల భావ్ సింగ్, మాలోత్ ప్రభాకర్, మాలోత్ తిరుపతి నాయక్, నవీన్,రాజు,భూక్య రవి ,అంగన్ వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాళాలు కబ్జా చేసిన వారిని ఉపేక్షించేది లేదు

**వరదలతో ప్రజలు ఆర్థికంగా,మానసికంగా నష్టపోతున్నారు**

**పనులు ఆపాలని ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించారు**

**ఎవరు ఏం చేసినా పనులు ఆపేది లేదు**

**ప్రజలందరూ సహకరించాలి**

**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :ఓ నగరంలో నాళాలు కబ్జా చేసిన వారిని ఉపేక్షించేది లేదు అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం హన్మకొండ నయీమ్ నగర్ నాలా, బ్రిడ్జ్ పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నయీమ్ నగర్ నాలకు 70.58 లక్షల నిధులు, నయీమ్ నగర్ బ్రిడ్జ్ కి 15 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. నగరంలోని నాళాలను కుంటలను చెరువులను కబ్జా చేయడం వల్ల చిన్న చినుకు పడిన నగరం మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు నగర ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే నాలా పనులు పూర్తిచేసి హనుమకొండ నగరాన్ని వరద రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు పనులు ప్రారంభించామని తెలిపారు. నగరంలో వరదలు రావడం వల్ల ప్రజలు ఆర్థికంగా మానసికంగా దెబ్బతిని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నాళాలు కబ్జా చేసిన వారిని ఉపేక్షించేది లేదు ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా పనులు ఆపేది లేదు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు మాటలు తప్ప చేతలు లేకుండా పర్సంటేజ్ ల మీద మాత్రమే ఏకగ్రత పెట్టారని దుయ్యబట్టారు. పది సంవత్సరంలో అధికారంలో ఉండి కూడా నగరంలో వచ్చి వరదలకు ఒక శాశ్వత పరిష్కారం చూపలేకపోయారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే అందుకు కృషి చేసే పార్టీ అని అన్నారు. గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి నిధులు కేటాయించారని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం చేస్తున్న ఈ పనికి నగర ప్రజలందరూ సహకరించి విజయవంతంగా పనులు పూర్తి అయ్యేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, శ్రీమాన్, తోట వెంకన్న, రవీందర్ యాదవ్, సయ్యద్ రజాలి , మున్సిపల్ డీఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.





## సేవాలాల్ గుడి ఆలయ కమిటీ చైర్మన్‌గా భూక్య గోపాల్ నాయక్

### ప్రధాన కార్యదర్శిగా అజ్మీర శంకర్ నాయక్





చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేలోని మాదన్నపేట రోడ్డులో గల శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ గుడి ఆలయ కమిటీని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నూతన కమిటీ చైర్మన్ గా చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర శంకర్ నాయక్, ఉపాధ్యక్షులుగా లావుడియా తిరుమల్ చౌహన్, మాలోతు మోహన్, మూడు పూల్ సింగ్ నాయక్, కార్యదర్శులుగా సునావతు జయరాం నాయక్ , ఇస్లావత్ పద్మా బాయి, గుగులోతు జగన్, గుగులోతు రాజు, అజ్మీర శోభన్, వాంకుడోత్ బాబు , కమిటీ సభ్యులుగా కొర్ర శోభన్ బాబు, బోడ లక్ష్మణ్, బానోతు రమేష్, బానోతు రమాదేవి, గుగులోతు యాకూబ్, తేజావత్ వెంకన్న, ఇస్లావతు గోపి, అజ్మీర రాజు, కొర్ర రాహుల్, బోడ కిషన్, భూక్య భద్రు, హనుమ, గుగులోత్ నాని, భూక్య నర్సు, మోహన్ నాయక్, కళ్యాణ్, తిరుపతి, ఈర్య, భూక్య సురేష్, కిషన్, రాహుల్, తరుణ్, నర్సింహ, రవి, ముఖ్య సలహాదారులుగా బానోతు లక్ష్మణ్ నాయక్ కొర్ర రాజన్న ,భూక్య సమ్మయ్య, బానోతు జేత్రాం నాయక్ , బానోతు ధన్సింగ్, కార్యనిర్వహకులుగా భూక్య జీవన్ నాయక్ లను ఎన్నుకున్నట్టు బుధవారం ప్రకటించారు.

## బాల్క సుమన్, విజయసాయి రెడ్డి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట.రఘు**

**కార్యకర్తల ,ఆధ్వర్యంలో దిష్టిబొమ్మల దహనం**

ఏటూరునాగారం, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ,ధనసరి అనసూయ సీతక్క, ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్, పిలుపు మేరకు, మండల అధ్యక్షుడు చిటమట రఘు, ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాల్క సుమన్, విజయ సాయి రెడ్డి ల దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా రఘు, మాట్లాడుతూ కెసిఆర్ గడీలో బానిస బాల్క సుమన్ అని, కెసిఆర్ మోచేతి నీళ్ళు తాగుతూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలచే గుణపాఠం తప్పదని,





అలాగే బాల్క సుమన్ మీద చట్టరీత్య చర్యలు తీసుకోవాలి.రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా, కాంగ్రెస్ కార్యకర్తలు తరిమి కొట్టడం ఖాయమని అన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ కి చెందిన రాజ్య సభ సభ్యులు విజయ సాయి రెడ్డి తెలంగాణలో, ఉన్న ప్రజా పభుత్వం కూలిపోతుంది అని చెప్పడం, అంటే యావత్ తెలంగాణ ప్రజల మనోబావన్ని దెబ్బతీయడమే, అవుతుంది. కాబట్టి విజయసాయి రెడ్డి మీద కూడా చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని విరుచుకు పడ్డారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లఎంపీటీసీ లు,వార్డు మెంబెర్లు, జడ్పిటిసి లు, జిల్లా నాయకుడు.బాదం ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు వెంకన్న,లాలయ్య, వావిలల చిన్న ఎల్లయ్య, ఆయూబ్ ఖాన్,ఖలీల్ ఖాన్,నర్సింగరావు, రంజిత్, కిషోర్ పలువురు కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యం

### ప్రత్యేక అధికారి రవీందర్ రావు

గార్ల ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 7 నుండి 15 తారీకు వరకు ప్రతి గ్రామంలో నిర్వహించబోతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల పై బుధవారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో రవీందర్ రావు పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ప్లాస్టిక్ రహిత గ్రామంగా రూపొందుటకు వ్యాపారస్తులు ప్రజలు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం నిషేదించాలని లేనియెడల ప్రత్యేకత తనిఖీ లు నిర్వహించి ప్లాస్టిక్ వాడుతున్న ప్రతి ఒక్కరికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు.ఈ తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో గ్రామస్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శి ప్రజలు ప్రజాప్రతినిధులు యువజన సంఘాలు స్వయం సహాయక సంఘాలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. చివరి రోజు ఆటల పోటీలు సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ అలాగే గ్రామపంచాయతీ అభివృద్ధికి ఉత్తమ సేవలందించిన మల్టీపర్పస్ వర్కర్స్ కి సన్మానం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం గ్రామసభలో పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఎంపిటిసి రమేష్ పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ వారి గద్దెల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సౌకర్యం



## అన్లైన్ సేవలను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

## మీసేవ, పోస్టాఫీసులు, టియాప్ ఫోలియో ద్వారా బుకింగ్‌కు చాన్స్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ : తెలంగాణ సమాజం మాహిమాన్విత శక్తులుగా కొలిచే శ్రీ సమ్మక్క, సారలమ్మ ల గద్దెల వద్ద నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించడాన్ని భక్తులు ఎంతో పవిత్ర మైన కార్యంగా భావిస్తారు. ఈనెల 21 తేది నుంచి 24 వరకు జరిగే మేడారం జాతరకు వివిధ కారణాల రీత్యా వెళ్లలేని భక్తులకు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ గుడ్ న్యూస్ తెలిపింది. ఇంటి నుంచే వన దేవతలు సమ్మక్క , సారలమ్మలకు నిలువెత్తు బంగారం సమర్పించే మొక్కు తీర్చుకునే సదుపాయాన్ని కల్పించింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తన మనువడు కొండా మురళీకృష్ణ పేరును మీసేవ వెబ్సైట్ లో నమోదు చేసి బరువు ప్రకారం డబ్బులు చెల్లించి అమ్మ వారి గద్దెల వద్ద నిలు వెత్తు బంగారాన్ని సమర్పించే సౌకర్యాన్ని పొందడమే కాకుండా అన్లైన్ ద్వారా మొక్కు చెల్లించుకునే సేవలను బుధవారం ప్రారంభించారు. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాలు , పోస్టాఫీసులు, టీయాప్ ఫోలియో ద్వారా భక్తులు అన్లైన్ సేవలను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. బంగారం (బెల్లం) బరువు ప్రకారం డబ్బులు చెల్లించి మొక్కు సమర్పణ సేవ బుక్ చేసుకోవాలని



దేవాదాయ శాఖ మంత్రి సూచించింది. బంగారం సమర్పణతో పాటు అమ్మ వారి ప్రసాదం కావాలనుకునే వారు కూడా పోస్టల్ డిపార్ట్ మెంట్, టియాప్ , మీ సేవా కేంద్రాల ద్వారా డబ్బులు చెల్లించినట్లయితే పోస్టల్ డిపార్ట్మెంట్ కొరియర్ ద్వారా వారికి ప్రసాదాన్ని అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్కుమార్, పోస్టల్ డిపార్ట్మెంట్ , మీసేవ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ పారిశుద్ధానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి

## ఎంపీడీవో రోజా రాణి



గూడూరు ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్(సూర్య) : సంపూర్ణ పరిశుద్ధానికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని ఎంపీడీవో రోజా రాణి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాల్లో భాగంగా .బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినపరిశుద్ధ కార్యక్రమాన్ని గ్రామంలో వీధి వీధిన గ్రామ సమస్యలను గుర్తిస్తూ . పాఠశాలలను అంగన్వాడీ సెంటర్లను సందర్శించారు అనంతరం వారితోమాట్లాడుతూ గ్రామాలలో ఉన్నరోడ్లను డ్రైనేజీ కాలువలను పరిశుభ్రం చేయాలని, గ్రామాలలో మంచినీటి లీకేజీలుఉన్నాయా లేవాఅని పరిశీలించామని అన్నారు. పాఠశాలల్లో, వీధులలో, రోడ్లపై,ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని మండలంలోని ప్రతి గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా గ్రామాన్ని తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.పారిశుద్ధ కార్యక్రమాలు ఫిబ్రవరి 15 వరకు కొనసాగుతాయని అన్నారు.

# జాతీయస్థాయి రెజ్లింగ్‌లో విజయకేతనం ఎగురవేయాలి

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ : భారతదేశ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకైనా రెజ్లింగ్ క్రీడలో జాతీయస్థాయిలో తెలంగాణ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేయాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అండర్ -15, అండర్-20 రెజ్లింగ్ చాంపియన్ షిప్ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ క్రీడలు సోదర స్నేహ భావానికి చిహ్నం అన్నారు. క్రీడల్లో భాగస్వాములైన యువత అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉందన్నారు. బాల్యం నుండే తమకు ఆసక్తి ఉన్న ఏదైనా ఒక క్రీడారంగంలో చిన్నారులు శిక్షణ పొందాలన్నారు. క్రీడలతో క్రమశిక్షణ అలవర్చుకుంటూ ఉజ్వల భవిష్యత్ పొందవచ్చు అన్నారు. తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ అడ్హక్ కమిటీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం ఈ రాష్ట్రస్థాయి పోటీలు





నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఉచితంగా భోజన వసతి సౌకర్యం కల్పించడమే కాకుండా ఏ విధమైన ఎంట్రీ ఫీజు లేకుండా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగరవేస్తున్న క్రీడ రెజ్లింగ్ అన్నారు. గత ఏడాదికాలంగా ఇబ్బందులు ఎదుర్కొన్న రెజ్లింగ్ క్రీడాకారులకు కొత్త రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెజ్లింగ్ క్రీడాభివృద్ధికి పూర్తిగా సహకరించనున్నట్లు చెప్పారు. తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం మాట్లాడుతూ తెలంగాణలోని 33 జిల్లాల నుండి దాదాపు 600 మంది క్రీడాకారులు ఈ ఛాంపియన్షిప్ లో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈనెల 11 నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నుండి గ్వాలియర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలను అతిథులు లాంఛనంగా ప్రారంభించారు. అతిథులను రాష్ట్ర రెజ్లింగ్ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో శాట్స్ పరిశీలకులు , డివైఎస్వో జి.అశోక్ కుమార్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ వరద రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, వరంగల్ జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బి.కైలాసం యాదవ్, వివిధ జిల్లాల రెజ్లింగ్ సంఘాల బాధ్యులు ఎస్.రాజ్ కుమార్, జైపాల్, షేక్ రియాజ్, కాశీ హుస్సేన్, బి.సాయిలు, టి.శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



చిట్యాల, ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్: భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పుల్ల మల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఉద్యమ పోరాటానికి తన ఆరోగ్యాన్ని పట్టించు కోకుండా ఆ మహనీయున్ని ముందుకు నడిపించిన ధీర వనిత అని అన్నారు. ఆ పుణ్య దంపతులు చూపిన దారిలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ నడువాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్నే యుగేందర్, గుర్రపు రాజేందర్, గోల్కొండ సురేష్, గుర్రపు రాజమౌళి, గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్, నేరేళ్ళ సమ్మయ్య, జాలిగపు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో వరి, మొక్కజొన్న పంటల పరిశీలన



## జిల్లా వ్యవసాయ అధికారిని ఉష

## రైతులకు పంటల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై

## పలు సూచనలు, సలహాలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామం లో జిల్లా వ్యవసాయ అధికారిని ఉష పంటల పరిశీలన కార్యక్రమాన్ని బుధ వారం చేపట్టారు. గ్రామంలో చిలపాక స్వామికి చెందిన మొక్కజొన్న, వరి పంటలను ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ పి. సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి ఓ. వినయ్ లతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి తెలుసుకోవడానికి ఎకరాకు 8 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలన్నారు. ఈ లింగాకర్షణ బుట్టలలో 25 నుండి 30 మొగరెక్కల పురుగులు వారానికి గమనించినచో నష్టపరిచే స్థాయిగా పరిగణిం చాలన్నారు. 20 నుండి 25 రోజుల దశలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు 10 కిలోలు లేదా క్లోరంట్రానిలీ ప్రోల్ 4 జి గుళికలు 4 కిలోలు లేదా కార్టాఫ్ హైడ్రాక్లోరైడ్ ఫోర్ జి గుళికలు 8 కిలోలు ఎకరాకు సమానంగా ఇసుకలో కలుపుకొని పల్చగా నీరు ఉంచుకొని కలిసే విధంగా పిలక దశలో చల్లుకోవాల న్నారు.లేదా క్లోరంట్రానిలిప్రోల్ 60 మీ.లీ. లేదా కార్టాఫ్ హైడ్రాక్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకున్నచొ అరికట్టవచ్చన్నారు.లేదా టెట్రానిలి ప్రోల్ 80 మీలీ ఎకరాకు చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకున్నచొ అరికట్టవచ్చని తెలిపారు.అలాగే వరిలో అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లజోల్ 120 గ్రా. లేదా ట్రైసైక్లజోల్, మ్యాంకోజబ్ ( మెర్జర్) 500 గ్రాలు ఎకరాకు లేదా టెబుకోనాజోల్, ట్రైఫ్లాక్సీ స్ట్రోబిన్ (నేటివో ) 80 గ్రా లు ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.వరిలో కలుపు యాజమాన్యం కోసం ఎకరాకు ప్రెటిలాక్లోర్, సేఫ్నర్ మందును 600-800 మిలీ విత్తిన 3-5 రోజుల లోపు లేదా పైరాజోసల్ఫ్యూరాన్ ఈథైల్ 80-100 గ్రా లేదా బ్యూటాక్లోర్ 1-1.5 లీ. లేదా ప్రెటిలాక్లోర్ 500 మి.లీ. లేదా ప్రెటిలాక్లోర్, లేదా ప్రెటిలాక్లోర్, పైరాజోసల్ఫ్యూరాన్ (ఏరాస్) 4 కిలోలు ఇసుకలో కలిపి చల్లాలన్నారు.ఎకరాకు సైహలోఫాఫ్ పి బ్యూటైల్ 300 మి.లీ. (ఊద, ఒడిపిలి) లేదా విత్తిన 15 రోజులకు లేదా బిస్పైరిబాక్ సోడియం 100 మి.లీ. విత్తిన 20 రోజులకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. బిస్పైరిబాక్ సోడియం వెడల్పాకు గడ్డి జాతిని కూడా అరికట్ట వచ్చన్నారు. వెడల్పాకు కలుపు నివారణకు 2,4-డి సోడియం సాల్ట్ 600 గ్రా. విత్తిన 25-30 రోజులకు పిచికారి చేయాలని పంట దశను, కలుపు రకాన్ని బట్టి కలుపు మందును ఎంచుకోవాలన్నారు.తుంగ, గడ్డి జాతి కలుపు నివారణకు పినాక్సులం సై హలోఫాప్ బ్యూటిల్, వివయ రెపి వొక్సా ఎకరాకు 800 మీ.లీ. లీటర్ల చొప్పున పిచికారి చేయాలన్నారు.వరిలో జింకులోపం గమనించినచో సవరణకు 2గ్రాముల జింక్ సల్ఫేట్ ను లీటరు నీటికి కలిపి 5 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేసినచో జింక్ లోపాన్ని సవరించుకోవచ్చన్నారు.అదేవిధంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు మొదటి దశలో వేపనూనె 5 మి.లీ లేదా ఇమామ్యాక్టిన్ బెంజోయేట్(ప్రోక్లేమ్) 0.4 గ్రా.లేదా స్పైనోసాడ్(ట్రేసర్) 0.3 మి.లీ లేదా క్లోరాంట్రనిలిప్రోల్ (కోరాజేన్)0.3 మి.లీ. ఒక లీటరు నీటి చొప్పున కలుపుకొని మొగిలోపల, సుడిలో పడే విదముగా పిచికారి చేసి పురుగును అరికట్టాలన్నారు.విషపు ఎరను తయారు చేసుకొని సుడిలో వేసుకోవాలని అంటే ఎకరానికి 10 కిలోల తౌడు, 2 కిలోల బెల్లం తీసుకొని, బెల్లమును 2-3 లీటర్ల నీటిలో కరిగించి తరువాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24 గంటలు పులియనిచ్చి అరగంట ముందు ఈ మిశ్రమానికి 100 గ్రాముల థయోడికార్బ్ (లార్విన్) కలిపి మొక్క సుడిలో వేస్తే సమర్ధవంతముగా కత్తెర పురుగును అరికట్టవచ్చన్నారు.మొక్క జొన్నలో కాండం తొలిచే పురుగు నివారణకు కార్బొ ఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోలు మొగిలో పడే విధంగా వేసుకోవాలన్నారు. మొక్కజొన్న లో స్టాక్ రాట్ నివారణకు బ్లీచింగ్ పౌడర్ 800 గ్రాములు ఎకరాకు మొక్కలపై పడే విధంగా (ఫోలియార్ అప్లికేషన్) చేసుకోవాలన్నారు.ఆలాగే 4 కిలోల బ్లీచింగ్ పౌడర్ ని నేలలో వేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

# టియూడబ్ల్యూజెఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల మొదటి కార్యవర్గ సమావేశం



వరంగల్ టౌన్ జనవరి 07 మేజర్ న్యూస్ (సూర్య) జనవరి నెలలో జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు సాజిద్ పాష ఆధ్వర్యంలో ఎల్బీనగర్ స్వాగత్ గెస్ట్ హౌస్ లో టి యూ డబ్ల్యు జె ఎఫ్ వరంగల్ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల కమిటీ కార్యవర్గ మొదటి సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల సమస్యలు వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ ఏకాభిప్రాయం తెలియజేసింది.ఈ కార్యవర్గ సమావేశంలో వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా, కార్యదర్శి నయీం కోశాధికారి,మహ్మద్ అమీర్, సలహాదారులు వహీద్ గుల్షాన్, ఎస్ ఏం సయీద్, ఇస్మాయిల్ జబీ, ఉపాధ్యక్షులు, అలిం ధనిష్,మున్వేర్, ఉప కార్యదర్శి ఫెరోజ్ ఖాన్, మషుక్, రియాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిజాం, కార్యవర్గ సభ్యులు శకీర్,బషీర్,బాబర్, మొమిన్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పర్వంలో చేసిన వాగ్దానాలను నిలబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ఉచిత విద్యుత్ ఆమోదంపై హర్షం వ్యక్తం

## పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్



నెల్లికుదురుఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల పర్వంలో సోనియా గాంధీప్రక టించిన ఆరు గ్యారెంటీల ను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ ప్రజలపై ఉన్న మమకారాన్ని చూపిస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరు మాండ్ల గుట్టయ్య గౌడ్ అన్నారు. బుధ వారం మండల కేంద్రం లోసూర్య ప్రతినిధితో గుట్టయ్య గౌడ్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతవారు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా ఆమోదిస్తూ అందులో భాగంగానే గృహజ్యోతి పథకం కింద200 యూనిట్ల ఉచిత విద్యుత్పథకం క్యాబినెట్లో ఆమోదం పొందినందుకుఆనందంగా ఉందని అన్నారు .200 యూనిట్ల ఉచిత విద్యుత్ అంటే ప్రతి ఒక్కరికి చేయూతగానే ఉంటుందని,కాంగ్రెస్ పార్టీ ఏమి చేసినా ప్రజల మేలుకోసమే చేస్తుందనిఅన్నారు.



# ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం

కాటారం, ఫిబ్రవరి 07, మేజర్ సూర్య న్యూస్: ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించాలని ఎంపీపీ సమ్మయ్య, ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్ అసిస్టెంట్లతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సమ్మయ్య మాట్లాడుతూ పనులు కోరిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని ఆదేశించారు. ఎంపీడీవో శంకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్లు కలిసి కూలీలకు వంద రోజులు పనులు జరిగే విధంగా చూడాలని, మొక్కలు 100% బతికే విధంగా వాచార్లను నియమించి వాటర్ రింగ్ చేయాలని అన్నారు. నర్సరీలో మొక్కలకు ప్రతిరోజు నీటిని వాచర్లతో పిచికారి చేయించే విధంగా చూడాలని కోరారు. విత్తనాలు నాటాలని, కలుపు లేకుండా చూడాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి పి సంజీవరావు, ఏపీవో వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గూడూరు ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని చిన్న ఎల్లాపురం గ్రామం హేము తండాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బుధవారం రోజున మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వారి స్వగృహానికి వెళ్ళి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు అనంతరం మండల కేంద్రానికి చెందిన జ్యోతి పాత్రికేయులు సారంగ బాబు భార్య అనారోగ్యంతో మృతి





చెందగా వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు వేం వెంకట్ కృష్ణ రెడ్డి , నూకల సురేందర్, కటార్ సింగ్, అశోక్,బాలు, మన్మోహన్ రెడ్డి, సురేష్ వీరన్న, ముత్యాలు,వేణు, యాకయ్య, నాగరాజు, మంగిలాల్, నర్సింహ, ప్రవీణ్, ఉప్పలయ్య, హరిలాల్ , హరిసింగ్, దేవసింగ్, ఎల్లయ్య లు ఉన్నారు.

# భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోడీ ప్రభుత్వం

## విశ్వ పరిషత్ రాష్ట్ర నాయకులు కృష్ణ మోహన్



గార్ల ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ (సూర్య): ప్రపం చంలో భారతదేశం రెం డో ఎకనామిక్ దేశంగా ఎదగడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధా నల క్ష్యంతో ప్రణాళిక బద్ధంగా ప్రయత్నం చేస్తుందని బుధవారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో విశ్వ పరిషత్ రాష్ట్ర నాయకులు కృష్ణమోహన్ అన్నారు. భారతీ యులకు అవసరమైన చట్టాలను తీసుకొచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ నాలుగవ స్థానానికి ఎదిగిందని అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు విమల్ కుమార్ జైన్ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ దేవ నాయకులు మనోజ్ అగర్వాల్ ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.